జయంతి తే సుకృతినో రససిద్ధాః కవీశ్వరాః

# జయంతి

సంపుటి : 8 సంచిక : 3 విద్య - సాహిత్య - సాంస్కృతిక త్రైమాసిక పత్రిక ఏప్రిల్ - జూన్ 2011 రూ. 50/-






## Jayanthi - Bilingual

Telugu & English
Educational, Literary,
Cultural Quarterly Journal

April-June 2011 Vol. 8 - No. 3

త్రైమాసిక సాహిత్య సాంస్కృతిక వైజ్ఞానిక పత్రిక

# జయంతి

సంపుటి 8 సంచిక 3

ఏప్రిల్-జూన్ 2011

**సంపాదక సలహా మండలి**

శ్రీ పొత్తూరి వెంకటేశ్వర రావు (అధ్యక్షులు)

**సభ్యులు**

ఆచార్య ఐ.వి. చలపతిరావు

ఆచార్య జె. రాఘవేంద్రరావు

శ్రీ సి.హెచ్. రాజేశ్వర రావు

డా॥ జి. లక్ష్మణరావు

శ్రీమతి సుజాత గోపాల్

**జయంతి**

విడి సంచిక వెల రూ. 50/- $ 5

విశాలాంధ్ర బుక్ హౌస్‌తో సహా అన్ని

ముఖ్యమైన బుక్ హౌస్‌లలో లభించును

ముద్రణ:

శ్రీ ఉదయ్ ప్రింటర్స్

విఠల్‌వాడి, నారాయణగూడ, హైదరాబాద్

**గౌరవ సంపాదకులు**

శ్రీ జువ్వాడి గౌతమరావు

**సంపాదకుడు**

డా॥ కొండల రావు వెల్చాల

**కార్య నిర్వాహక సంపాదకుడు**

డా॥ పి. సుధాకర్ రావు

*ప్రచురణ:*

**సిస్టర్ నివేదిత ఫౌండేషన్ వారి**

**విశ్వనాథ సాహిత్య పీఠం**

11-4-654/3, రెడ్‌హిల్స్, లక్డీకాపూల్,

హైదరాబాద్ - 500 004.

ఫోన్: 23396358, 23305134

website: www.ejayanthi.com

సంపాదకీయం

# సహృదయ సద్విమర్శకుడు వడలి మందేశ్వరరావు

**నాకు** మందేశ్వరరావు గారు తెలుసు. నేను వారు నాకు బాగా తెలుసని అనడం లేదు. ఎందుకంటే నేను వారి పుస్తకాలను కొన్నిటిని ముట్టాను కాని, ఆ ముట్టిన కాలంలో అవి నాకు అంతగా ఒంటబట్టలేదు. కొత్తదనమేదో స్ఫురించింది. భావప్రకటన స్వచ్ఛగా, భాష ఘాటుగా వుందని అనిపించింది కాని సాహిత్యభావం తాత్త్వికం, సాహిత్యభాష ఎంత సాధారణీకరణ చేసినా కూడా ఎంతోకొంత సాంకేతికం, పారిభాషికం కదా? అందువల్ల నాకు సాహిత్యంతో ఎంతో కొంత పరిచయమున్నా, పాండిత్యం తక్కువ కనుక మరోసారి ఎపుడైనా చదువుదామని వదిలేశాను.

నేను తెలుగు అకాడమీలో సంచాలకునిగా పనిచేసిన రోజుల్లో మందేశ్వరరావుగారు అచటికి తరచూ వస్తుండేవారు. వారు వచ్చినపుడల్లా, వారిని కలిసినపుడల్లా నాకొక లోతైన సాహిత్యవేత్తను, ఒక వినయశీలిని, వికాసవంతుణ్ణి, వివేకిని కలిసిన అనుభూతి కలిగేది. అంత లోతైన సాహిత్యవేత్త, అంత మంచి విమర్శకుడు, అంత నిగర్వంగా, సహజంగా, సాదాసీదాగా ఉండడం నాకు ఎంతో ఆశ్చర్యం కలిగించేది. సాహిత్యవేత్తలు సాధారణంగా రాజకీయవేత్తల్లా తరచూ పోట్లాడుకోవడం మనం చూస్తూనే ఉంటాం. వారికి పాండిత్యమెంతో అహంభావమంత, అహంభావమెంతో చెప్పుకోవడమంత, చెప్పుకోవడమెంతో సహ రచయితపై అసూయ పడడమంత. మందేశ్వరరావుగారిలా నొప్పించక ఒప్పించేవారు సాహిత్యరంగంలో, మరీ విమర్శారంగంలో చాలా అరుదు.

ఎంత సాహిత్య జిజ్ఞాస! ఎంత సువిద్యా కాంక్ష! ఆయనలో.

ఇక కొద్దిరోజులకు చనిపోతారని వారే కాదు అందరూ అనుకొనే రోజుల్లో కూడా వారు వారి సాహిత్యావలోకనను వీడలేదు. నాకు తరచూ ఫోన్ చేస్తుండేవారు 'జయంతి' పత్రిక చదివి. ఎన్నోసార్లు "మీ పత్రిక చాలా బాగా వస్తోంది, 'భారతి' లేని లోటును పూర్తి చేస్తోంది" అని అంటుండేవారు. మరీ సంపత్కుమారాచార్యపై వేసిన సంచిక గురించి పదే పదే అభినందించి నాకు స్ఫూర్తి కలిగిస్తుండేవారు.

సంపత్కుమారాచార్య గారు, మందేశ్వరరావుగారు విమర్శా రంగంలో 'జంట కవుల'లాంటివారు. ఒకరినొకరు ఎంతో నచ్చేవారు. మెచ్చేవారు. ఇతరులు వారి విమర్శనా దక్షత గురించి ఎంతో గొప్పగా చెప్పుకుంటుండేవారు. ఇద్దరూ సనాతన సాహిత్యాన్ని ఎంత మెచ్చేవారో, అధునాతన సాహిత్యాన్ని కూడా అంతే మెచ్చేవారు. ఆ సాహిత్యంనుండి మంచిని విడదీసి మనముందుంచేవారు ఈ సాహిత్యంనుండి కూడా. వారికి కావలసిందల్లా మంచి సాహిత్యం. వారికి కాలంతో పనిలేదు. వారికి సిద్ధాంతం సిద్ధాంతం కొరకే కాదు. ఏ సిద్ధాంతానికి చెందిన సాహిత్యాన్నయినా వారు సహృదయంగా చవిచూచి దానిలోని మంచిచెడులను నిర్ణయించేవారు. అలాంటివారు ఇపుడు లేకుండా పోతున్నారు. ఇరువురు విశ్వనాథ ప్రేమికులే కాని వారిది గుడ్డి ప్రేమ, కేవలం సైద్ధాంతిక ప్రేమ, సాంప్రదాయ ప్రేమ కాదు. వారి ప్రేమ నిష్పక్షపాత ప్రేమ, నిశితదృష్టి ప్రేమ, నిండైన విమర్శనాత్మక ప్రేమ. వారు "giants of the world think alike" అని విశ్వసించేవారు. స్వామి వివేకానంద తమ"Powers of the mind" అను వ్యాసంలో ఈ మాటే చెబుతారు. ప్రజ్ఞావంతులైనవారు, దైవాంశ కలవారు ఎచటివారైనా, ఏ కాలపువారైనా ఒకేలాగ ఆలోచిస్తారు, రాస్తారు, మాట్లాడుతారు అను వాడుక అనాదినుండి వస్తోన్న వాడుకే. అలాంటి విశ్వాసానికి చెందినవారు మందేశ్వరరావుగారు, సంపత్కుమారాచార్య గారు. వారిరువురూ నిన్నమొన్ననే గతించడం సాహిత్యరంగానికి తీరనిలోటు.

వడలి మందేశ్వరరావుగారు ఇక కొద్దిరోజులకు చనిపోతానని తానే దృఢంగా భావిస్తుండే రోజుల్లో కూడా ఒకనాడు నాకు ఫోన్ చేసి "నేనొక వ్యాసం పంపిస్తున్నాను, దానిని ఈసారి 'జయంతి'లో వేయగలరు" అని చెప్పి ఒక లేఖతో పాటు వెంటనే నాకు పంపించారు. అది Values - Literary and Non-literary యను అంశానికి చెందింది. మనం 'వాల్యూస్' అని అనగానే నైతిక విలువలు అని అనుకొంటుంటాం. మనకు చాలామందికి ప్రతి రంగానికి దానికి చెందిన 'వాల్యూస్' వేరువేరుగా ఉంటాయని కూడా తట్టదు. అంతేకాదు 'లిటరరీ వాల్యూస్'లో పాశ్చాత్య దేశాలకు చెందిన 'వాల్యూస్' వేరు, మన 'వాల్యూస్' వేరని గూడా వెంటనే తట్టదు. ఆయా విలువలను బట్టి దృష్టిదృక్పథాలు ఏర్పడతాయి, రుచి అభిరుచులు, సంస్కృతీ సంస్కారాలు ఏర్పడుతాయి, తదనుగుణ్యంగా సాహిత్య సృజనలు అని కూడా వెంటనే తట్టదు. అంతేకాదు ఆయా దేశాలవారు మాట్లాడుతున్నపుడు వారి ఉచ్చారణకు చెందిన తేడాలు కూడా

ఆయా దేశాల విలువల, భౌగోళిక నేపథ్యాలు, అలవాట్లు, బోధనా అధ్యయన పద్ధతుల వ్యత్యాసాలవలన ఏర్పడతాయను విషయం కూడా అంతగా తట్టదు. ఒకరు ఒకవిధంగా మరొకరు మరొకవిధంగా ఎందుకు ఉచ్చరిస్తారు, దానికి కారణాలేమిటి అని కూడా మనం అంతగా ఆలోచించం. అలా ఆలోచించకుండా ఒకరు ఇంకొకరిలాగా ఉచ్చరించకపోతే వారిని ఎద్దేవా చేస్తాం. అంతెందుకు ఒకే రాష్ట్రమైన మన రాష్ట్రంలో కూడా అదే తెలుగుభాషను వివిధ ప్రాంతాలవారు వివిధ విధాలుగా ఉచ్చరిస్తారు. వారిని వారి చారిత్రక, భౌగోళిక, వారిపై ఇరుగుపొరుగు ప్రాంతాల, భాషల ప్రభావాల గురించి ఆలోచించక అవహేళన చేస్తూ మాట్లాడుతాం. వదలి మందేశ్వరరావు గారిలాంటి, సంపత్కుమారాచార్యగారి లాంటివారు అలాంటి పని చేయరు.

మందేశ్వరరావుగారు సాహిత్యరంగంలో ఎంత నీతి నిజాయితీతో, నిమ్మగతతో, నియమపాలనతో, వారి వృత్తిరంగమైన విద్యారంగంలోకూడా అంతే పట్టుదలతో, పట్టింపుతో, పనితనంతో ఒక ఆధ్యాపకునిగా, పరిపాలకునిగా దాదాపు ఇరవై యేళ్ళకు పైగా పనిచేసి ఎంతో మంచిపేరుతో రిటైరయ్యారు. వారికి సాహిత్యరంగంలో ఎంత గుర్తింపు వుందో విద్యారంగంలో కూడా అంత గుర్తింపు ఉంది. ఒక వ్యక్తి మంచి రచయితగానే కాక, మంచి ఆధ్యాపకుడు, మంచి పరిపాలకుడు, మంచి వ్యక్తి, మానవీయవిలువలు, సత్సంస్కృతులు, సత్సంబంధాలు కలవాడు కావడం అరుదే కాదు మహా అరుదు.

మందేశ్వరరావుగారికి జయంతి వైపునుండి మా నివాళులు అర్పిస్తున్నాం. వారి కుటుంబీకులకు మా సానుభూతులు.

**– డా॥ వెల్చాల కొండలరావు**

## వదలి మందేశ్వరరావుగారు 'జయంతి' సంపాదకులకు రాసిన చివరి ఉత్తరం


**V.MANDESWARA RAO**
Principal (Retd.)

# 17-1-391/35,
Subrahmanya Nagar Colony,
Saidabad P.O.,
Hyderabad - 500 059 INDIA
Ph. : 91-040-24078535


**మాన్య మిత్రులు డా. కొండలరావుగారికి** నమస్కారం.

'జయంతి'లో ప్రచురణకోసం 'Values - Literary and Non-literary' అన్న వ్యాసాన్ని పంపుతున్నాను. ఇందులో ఉన్న మూడు అంశాలు లోగడ ఎక్కడ ప్రసక్తమైనవి కావు.

1) సాహిత్యంలోని విలువలను 'సాహిత్య–సాహిత్యేతర' విలువలుగా నేను విభజించాను. 16వ శతాబ్దం వరకు భారతీయాలంకారికులు 'సాహిత్య విలువల'నే నిశితంగా పరిశీలించారు. ఇదే నిజమైన సాహిత్యానుశీలన. ఆ తర్వాతనే పాశ్చాత్య సాహిత్య ప్రభావంతో సాహిత్యేతర విలువల పట్ల ఆసక్తి చూపారు. ఇక పాశ్చాత్యులు 'ప్లాటో' నుంచి సాహిత్యేతర విలువలనే ఆదరించారు. అంటే కావ్య ప్రయోజనాన్నే కాని, కావ్య తత్వాన్ని అన్వేషించలేదు. అయితే renaissance తర్వాత వచ్చిన దృక్పథంతో సాహిత్య తత్వాన్ని మధించనారంభించారు. అందుకు ఫలితంగానే కళ కోసమే కళ అన్న వాదాలు వచ్చాయి. ఇదీ సూక్ష్మంగా పరిస్థితి. కాని సరియైన స్థితి సాహిత్య ధర్మం రసానందాన్ని అందిస్తూ, సమగ్ర విజ్ఞాన ప్రదమవడం.

2) ఇటీవల పాశ్చాత్యుల imagination ను మన ఆలంకారికులు 'ప్రతీక'తో పోల్చారు కాని ప్రతీక అంతకన్న విశాలమైనది. అందులో కావయిత్రీ, భావయిత్రీ విభాగాలున్నాయి. భావయిత్రీ ప్రసక్తి imaginationలో లేదు.

3) టేనే అను పండితుడు The race, the milieu, the moment అను మూడు అంశాలను తీసికొని రచనను బేరీజు వేయాలన్నాడు. నేను ఈ మూడేకాక నాల్గవ అంశం కావ్యం చదవబడే reader's time కూడా ఉంటుందన్నాను. దీనివల్లనే నిన్నటి కావ్యం నేడు అపత్కావ్య మవుతుంది. విలువలు మారడంతో కావ్య స్థితి ముందు వెనుకలవుతుంది.

ఈ అంశాలను గురించి ఎంత చెప్పినా ఏ Mrs. Prema Nandakumar లాంటివారు తప్ప మిగతావారు పట్టించుకోవడం లేదు. అయినా మన బాధ్యత మరవలేం కదా! అందుకే దీనిని మళ్ళీ ఒకసారి ప్రస్తుతిస్తూ ప్రచురణకొరకు పంపిస్తున్నాను.



**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=763**

*  *  *

**Read Jayanthi Magazines @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=163**